




WWW.TELUGUJYOTHIDAILY.COM

www.epapertelugujyothidaily.com

PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

జాతీయ దిన పత్రిక

అనుక్షణం జనం కోసం

TJ NEWS

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA

సంపుటి:01 సంచిక:01 ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ పేజీలు:04 తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ శనివారం 27-09-2025 వెల రూ.4.00




## భారత ఫార్మాకు ట్రంప్ షాక్..

మందులపై 100 శాతం సుంకాలు!

## ఆత్మగౌరవ పోరాట పటిమకు నిదర్శనం చాకలి ఐలమ్మ

హైదరాబాద్ : పాలకులు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను అటు న్యాయస్థానాల్లో ఇటు క్షేత్ర స్థాయిలోనూ పోరాడి గెలవాలనే ప్రజాస్వామిక స్ఫూర్తిని చిట్యాల ఐలమ్మ తెలంగాణ సమాజానికి అందించింది అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చిట్యాల(చాకలి)ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని కేసీఆర్



## ఆర్జేడీతో పొత్తుకు సిద్ధం బంతి లాలూ కోర్టులోనే

అసదుద్దీన్ ఒవైసీ



రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ)తో కలిసి పనిచేసేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. పొత్తు ప్రతిపాదనపై తమ పార్టీ బీహార్ నాయకత్వం ఇప్పటికే ఆర్జేడీని సంప్రదించిందని, ఇప్పుడు నిర్ణయం వారి చేతుల్లోనే ఉందని ఆయన

## పర్యాటక రంగం డెవలప్‌మెంట్‌పై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్

హైదరాబాద్, సెప్టెంబరు 26: పర్యాటక రంగం డెవలప్‌మెంట్‌పై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ సారించింది. ఇందులో భాగంగా శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్ శనివారం జరుగనుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. టూరిజం కాంక్లేవ్ ద్వారా పర్యాటక రంగానికి రూ.15 వేల కోట్లు పెట్టుబడులు, 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. హుస్సేన్ సాగర్‌లో డబుల్ డెక్కర్ బోట్‌ను 'ముచుకుందా' పేరుతో రేపు ప్రారంభించనున్నారు. అలాగే తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి హోటళ్లు, వెల్‌నెస్





## జీఎస్టీ తగ్గింపు ఎఫెక్ట్..

ఒక్కరోజే రూ.11 లక్షల కోట్ల డిజిటల్ లావాదేవీలు!

## సొంత ఇంటి ఆడబిడ్డను గోస పెడుతున్నారు..

హైదరాబాద్, సెప్టెంబరు 26: మహిళలతో పెట్టుకున్న వారు ఎవరూ బాగుపడరని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఇవాళ(శుక్రవారం) గాంధీ భవన్ లో మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. సొంత ఇంటి ఆడబిడ్డను గోస పెడుతున్నారని.. మాజీ మంత్రి కేటీఆర్ కు ఇది తగునా..? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేపడుతున్న మహిళా సంక్షేమ కార్యక్రమాల్లో మహిళా కాంగ్రెస్ భాగస్వామ్యం కానుందని ఉద్ఘాటించారు. మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తామని చెప్పుకొచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాదని... మహిళలను బస్సు ఓనర్లను చేశామని ఉద్ఘాటించారు. అభయహస్తం నిధులను బీఆర్ఎస్



## పుడింగి అనుకుంటున్నాడా?...

బొత్స తీవ్ర ఆగ్రహం



## మెజార్టీతో గెలుపొందే అవకాశం: కేసీఆర్

ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉందని వ్యాఖ్య



## లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడమే లక్ష్యం

అమరావతి, సెప్టెంబరు 26: లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాల అంశంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలని సూచించారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ. 24.01 లక్షల కోట్లుగా ఉందని చెప్పుకొచ్చారు. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని వివరించారు. రవాణా రంగంలో రహదారి ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందని తెలిపారు. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయం కూడా తగ్గుతుందని వెల్లడించారు సీఎం చంద్రబాబు.ఇది ఉత్పత్తి దారులకు, వినియోగదారులకూ ఇలా అందరికీ ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. వస్తు రవాణా తూర్పు, కోస్తా తీరంలో ఉన్న ఏపీ ఓ కీలకమైన ప్రాంతమని వివరించారు. లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ఎకో సిస్టంలో రైలు, రోడ్డు, జల రవాణాతో పాటు పైప్ లైన్ మార్గం కూడా కీలకంగా మారిందని చెప్పుకొచ్చారు. పైప్‌లైన్ ద్వారా గ్యాస్, నీరు, స్లర్రీ లాంటివి రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని వెల్లడించారు. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టం ద్వారా హైయ్యర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువ అవుతుందని వివరించారు. ఏపీకి ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ ఎకో సిస్టంలో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఉద్ఘాటించారు. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.'భారత దేశ లాజిస్టిక్స్ కాస్ట్ రూ.24 లక్షల కోట్లు. పాత్ హోల్స్ ఫ్రీ రోడ్లు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. ఇంకా చాలా చేయాల్సి



ఉంది. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి చెప్పాను డబ్బులు ఎంతైనా ఫర్వాలేదు అయితే పాత్ హోల్ ఉంటే వదిలిపెట్టనని చెప్పాను. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బ్లాక్ సాయిల్ అవ్వడం వల్ల వెంటనే రోడ్లు దెబ్బతింటున్నాయి.. రాయలసీమలో ఆ ఇబ్బంది ఉండదు. మొదట్లో గుంతలు మూలంగా కోల్‌కత్తా నుంచి చెన్నైకి వెళ్లాలంటే నాలుగు, అయిదు రోజులు పట్టేది. అప్పటి ప్రధానమంత్రి వాజ్‌పాయ్‌తో మాట్లాడి స్వర్ణ చతుర్భుజికి శ్రీకారం చుట్టాం. రోడ్లు నాగరికతకు చిహ్నం. 4,739 కిలో మీటర్లు

# చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు

## నడిమింటి శ్రీనివాస్ నేషనల్ ధోబి రిజర్వేషన్ జాతీయ కన్వీనర్

**తెలుగుజ్యోతి న్యూస్,జడ్చర్ల సెప్టెంబర్ 27**
చాకలి ఐలమ్మ 130 జయంతి సందర్భంగా జడ్చర్ల పట్టణ కేంద్రంలో నిర్వహించడం జరిగినది, కార్యక్రమానికి నడిమింటి శ్రీనివాస్ నేషనల్ ధోబి రిజర్వేషన్ సన్ జాతీయ కన్వీనర్, స్థానిక 10వార్డు కౌన్సిలర్ కుమ్మరి రాజు పకీరక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జాంగిర్ పాషా, స్థానిక పట్టణ కమిటీ అధ్యక్షుడు శివకుమార్, స్థానిక రజక సంఘం నాయకులు కొట్టాడని నర్సింలు, లక్ష్మయ్య కోటకాడ కృష్ణయ్య, నడిమింటి గోపాల్, శేఖర్, బోనం శ్రీను, అమిస్తాపూర్ రాజు, గోపాల్, ప్రసాద్, తదితరులు పాల్గొనడం జరిగినది. నడిమింటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు బడుగు బలహీన వర్గాలకు భూమికోసం, భుక్తి కోసం ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిన మహా యోధురాలు రాష్ట్ర ప్రభుత్వం జయంతి




కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం సంతోషం, ఐలమ్మ స్ఫూర్తిని ప్రజల్లో నింపే విధంగా చైతన్యం రావాలని కోరుచున్నాము, ట్యాంకుబండు పైన ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఐలమ్మ సొంత జిల్లా జనగామ కు ఐలమ్మ జిల్లాగా నామకరణం చేయాలని, ప్రభుత్వం రజకులను ఆర్థిక సామాజిక రాజకీయంగా వారికి తోడ్పాటు అందించాలని, యావత్తు తెలంగాణ ప్రజలు ఘనంగా ఐలమ్మ జయంతిని నిర్వహించుకోవడం జరిగినది. జహంగీర్ పాష మాట్లాడుతూ ఐల్లమ్మ ఆశయాన్ని ప్రజల్లో సుపుర్తిదాకంగా నిలవాలని బలహీన వర్గాల ఆశాజ్యోతి ఐలమ్మని కౌన్సిలర్ రాజు మాట్లాడుతూ ఐలమ్మ స్ఫూర్తిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించినందుకు జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారికి ధన్యవాదాలు తెలపడం జరిగినది జయంతి కార్యక్రమాలోపాల్గొన్న స్థానిక రజక సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలుపడం జరిగినది.

# హైడ్రా బాధితులకు అండగా నిలుస్తాం

**తెలుగుజ్యోతి న్యూస్,గాజులరామారం,సెప్టెంబర్ 27**
గాజులరామారం డివిజన్‌లోని బాలయ్య నగర్, గాలి పోచమ్మ బస్తీలలో ఇటీవల హైడ్రా అధికారులు కూల్చివేసిన ఇళ్లను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా బాధితులను పరామర్శించి వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ – "సర్వే నెంబర్ 307లో ఏళ్ల తరబడి





పేదవాళ్లు నివాసం ఉంటున్నారు. పండుగ పూట అధికారులు వారి ఇళ్లను కూల్చివేయడం దారుణం. ఈ చర్య వల్ల రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. త్వరలోనే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి పూర్తి వివరాలు తెలియజేసి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం" అని అన్నారు.ఈ పర్యటనలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హెచ్ఐవి పై అవగాహన

**మాడుగుల తెలుగు జ్యోతి న్యూస్**
జాతీయ ఎయిడ్స్ నిర్మూలన సంస్థ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమగ్ర ఆరోగ్య ప్రచార రథం ద్వారా ఎస్వీడీఎస్ తుంపాల ఏపీ సేక్స్ ప్రాజెక్టు మేనేజర్ కే మహాలక్ష్మి నాయుడు పర్యవేక్షణలో హెచ్ఐవి పై ప్రచార రథం ద్వారా మాడుగుల కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పరిధిలోని జగనన్న సావిడి , నెయ్యిల వీధి,తో పాటు



కేజేపురం,వంటర్లపాలెం, వడ్డాది, చోడవరం, గ్రామాలలో డిజిటల్ స్క్రీన్ ప్లే ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ మహాలక్ష్మి నాయుడు మాట్లాడుతూ హెచ్ఐవి వైరస్ వ్యాధి అనేది మానవ శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని హరించి వేస్తుందని తద్వారా వ్యక్తి ఆరోగ్యాన్ని క్షీణించి వేస్తుందని ప్రతి ఒక్కరు కూడా హెచ్ఐవి పై అవగాహన పెంచుకొని ఈ వ్యాధి భారీన పడకుండా ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు.ఎవరికైనా రక్త పరీక్షలో హెచ్ఐవి పాజిటివ్ గుర్తించిన ఎడల ఎటువంటి సందేహం పడకుండా జిల్లా ఆరోగ్య కేంద్రాల్లో, ఏ ఆర్ టి సెంటర్ ద్వారా మెరుగైన మందులను పొందవచ్చునని తద్వారా వ్యక్తి జీవన ప్రమాణాన్ని మెరుగుపరచుకోవచ్చునని తెలిపారు. అంతేకాకుండా రోగులకు కౌన్సిలర్ తగినన్ని ఆరోగ్య సలహాలు కూడా అందించబడతాయన్నారు. కార్యక్రమంలో ఐ సి టి సి కౌన్సిలర్ మరిదేష్, ల్యాబ్ టెక్నీషియన్ గోవింద్, ఓ ఆర్ డబ్ల్యూ ఎం కుమారి, పి ఈ అన్నపూర్ణ,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు గంటల్లోనే తప్పిపోయిన బాలిక అప్పగింత

**చోడవరం తెలుగు జ్యోతి న్యూస్**
బాలిక తప్పిపోయిన సంఘటనపై ఫిర్యాదు అందిన 6 గంటల్లోనే తల్లిదండ్రులకు బాలికను అప్పగించి తమ నిబద్ధతను చాటుకున్నారు చోడవరం పోలీసులు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలానికి చెందిన పి వి టి జి ఆదివాసి మైనర్ బాలిక చోడవరం ఎస్ టి హాస్టల్ లో ఉంటూ చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యాభ్యాసం చేస్తుంది.ఈనెల 25 ఉదయం తండ్రికి ఫోన్ చేసి వచ్చి తనను గ్రామానికి తీసుకెళ్లాలని కోరగా తండ్రి సుమారు 12 గంటల సమయంలో చోడవరం వసతి గృహానికి చేరుకున్నారు, వసతి గృహంలో విద్యార్థిని లేకపోవడంతో కళాశాలకు వెళ్లి విచారించగా కళాశాలకు సైతం రాలేదని అధ్యాపకులు తెలపడంతో విద్యార్థిని తండ్రి తెలిసిన వారందరినీ అడిగి కనిపించకపోవడంతో 26వ తేదీన చోడవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన సీఐ అప్పలరాజు తక్షణమే చర్యలు తీసుకోవాలని



ఆదేశాలు జారీ చేయడంతో ఎస్సై నాగ కార్తీక్ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించి బాలికను చాకచక్యంగా పట్టుకొని బాలిక తల్లి దండ్రులకు అప్పగించారు. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి బాలికను తల్లిదండ్రులకు అప్పగించడంపై చోడవరం పోలీసుల విధి నిర్వహణపై పలువురు అభినందన వర్షం కురిపిస్తున్నారు.

# మహాలక్ష్మి అవతారంలో దుర్గమ్మ తల్లి

**చీడికాడ తెలుగు జ్యోతి న్యూస్**
చీడికాడ సావిడి వద్ద ప్రతిష్టించిన దుర్గమ్మ శుక్రవారం మహాలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. చిలికాడ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు నిర్వహించిన అనంతరం చివరి రోజు వారే ఊరేగింపుతో నిమజ్జనం చేయడం గతకుండేళ్లుగా ఆనవాయితీగా వస్తుంది. చీడికాడ ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బోద్ద కాయల కృష్ణ, సిరి సోలా మహేష్ , కామిరెడ్డి ఎరుకనాయుడు,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారికీ నిత్యం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం కావడంతో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో



తరలి రావడంతో ఆ ప్రాంతమంతా కిటకిటలాడింది. భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

# ఇనిస్టిట్యూట్ ప్రారంభించిన బిఆర్ఎస్ మాజీ ఎంపి వినోద్ కుమార్, మారబోయిన రవి యాదవ్

## - రవి యాదవ్ ని అభినందించిన వినోద్ కుమార్

**తెలుగుజ్యోతి న్యూస్, శేరిలింగంపల్లి సెప్టెంబర్ 27:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మాజిద్ బండలో జీ ఇన్సిటీట్యూట్ ఆఫ్ మీడియా ఆర్ట్స్ వారి ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ మాజీ ఎంపీ బి వినోద్ కుమార్ తో కలసి పాల్గొన్న బిఆర్ఎస్ యువ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఈ సందర్భంగా ఇన్సిటీట్యూట్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్ రవి యాదవ్ తో కలసి రిబ్బన్ కట్ చేసి ఇన్సిటిట్యూట్ ను ప్రారంభించారు అనంతరం ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజు మజీద్ బండలో రవియాదవ్ తో కలిసి ఇన్సిటిట్యూట్ ను ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని నేటి యువతకు వారి గుణాత్మతకు అనుగుణంగా విద్యా సదుపాయాలు కల్పించడంలో జీ ఇన్సిటిట్యూట్ తోడ్పడుతుందని యువతకు విద్యా సదుపాయాలు కల్పించడం మనందరి బాధ్యతని మీడియా విద్యా రంగానికి ఈ ఇన్సిటిట్యూట్ ఒక మైలు రాయిలా నిలుస్తుందని అన్నారు అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు అందరూ పార్టీని వీడినా రవియాదవ్ మాత్రం పార్టీలోనే ఉంటూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ కార్యకర్తలను ప్రజలను ఉత్తేజ పరుస్తూ శేరిలింగంపల్లి ప్రజలపక్షాన పోరాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళుతూ బిఆర్ఎస్ పార్టీ పరంగా ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ తనకంటూ ఒక






చెదరని ముద్ర వేసుకుంటూన్నాడని బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ప్రస్తుత ప్రభుత్వం లో అభివృద్ధి ఏం లేదని ప్రజలకు తెలియపరుస్తూ. మన భస్తి బాట లాంటి కార్యక్రమాలతో ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టి కి అధికారుల దృష్టికి తీసుకెళ్లటంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న యువ నాయకుడు రవియాదవ్ ని అభినందిస్తున్నానని అన్నారు అదేవిధంగా రాబోయే రోజుల్లో ఒక గొప్ప నాయకుడిని రవి యాదవ్ లో చూడబోతున్నామని ఈ సందర్భంగా మాజీ ఎంపీ బి వినోద్ కుమార్ అన్నారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజాలు నిర్వహించి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**తెలుగుజ్యోతి న్యూస్, శేరిలింగంపల్లి సెప్టెంబర్ 27:**
శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ తుల్జభవాని అమ్మవారి ఆలయం మరియు చందానగర్ లోని పలు అమ్మవారి మండపాలను దసరా నవరాత్రుల పర్వదిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి ప్రజలందరికీ సుఖశాంతులను ఆయురారోగ్యాలను అందించాలని వేడుకున్నట్లుగా తెలియజేసారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా ఎంతో ప్రసిద్ధి చెందిన తుల్జాభవాని అమ్మవారి ఆలయ పునరుద్ధీకరణ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని అతి త్వరలో చేపట్టబోతున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, ప్రవీణ్, శ్రీనివాస్ యాదవ్, వార్డ్ మెంబర్ కవిత గోపాల్ కృష్ణ, వార్డ్ మెంబెర్ రాము, తుల్జభవాని టెంపుల్ ఈఓ సత్య చంద్ర రెడ్డి, పవన్ గుప్త, పాండు, స్లవీడీసీ రవి యాదవ్, కృష్ణ, నటరాజ్, కిరణ్ యాదవ్, శేఖర్, సంపత్, మల్లేష్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనాథ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీ అవతారంలో దుర్గామాతను దర్శించుకున్న భక్తులు

**తెలుగుజ్యోతి న్యూస్, శేరిలింగంపల్లి 27:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రశాంతినగర్ లోని దుర్గామాత అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్న మూర్గేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకోవడం విశేషం. నవరాత్రుల్లో ఈ రోజు నాలుగో రోజు కావడంతో అమ్మవారికి లక్ష్మీ అవతారంతో అలంకరించడం జరిగింది. మురుగేష్ మాట్లాడుతూ అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో , అష్ట ఐశ్వర్యాలతో అందర్నీ చల్లగా చూడు అని లక్ష్మీమాతను కోరుకొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూర్గేష్, దినేష్, మహేష్, సాయిరాజ్, మీనా కుటుంబ సభ్యులు, దీక్ష తీసుకున్న మతాలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## సంక్రాంతికి రాబోతున్న నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు'




మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత నవీన్ పొలిశెట్టి నటిస్తున్న తాజా చిత్రం అనగనగా ఒక రాజు. ఈ సినిమాకు మారి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ చిత్రం తాజాగా విడుదల తేదీని ప్రకటించింది. సంక్రాంతి కానుకగా.. జనవరి 14 న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సందర్భంగా ప్రమోషనల్ వీడియోను పంచుకుంది.

# జోయాలుక్కాస్ 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'

### జోయాలుక్కాస్ 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'



తెలుగుజ్యోతి న్యూస్, చందానగర్ సెప్టెంబర్ 26: సెప్టెంబర్ 26, 2025 నుండి జోయాలుక్కాస్ వారి బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో చందా నగర్‌లో ప్రారంభం కానుండటంతో నగరం కాంతులీననుంది. ఈ ప్రత్యేకమైన ప్రదర్శన, నైపుణ్యం, అందం మరియు శాశ్వతమైన సొగసును ఆస్వాదించే వారి కోసం రూపొందించబడిన వజ్రాలు మరియు విలువైన ఆభరణాల అద్భుతమైన సేకరణను ప్రదర్శిస్తుంది.వైభవమైన పెళ్లి ఆభరణాల నుండి ఆధునిక శైలి నగల వరకు, ప్రదర్శనలోని ప్రతి ఆభరణం ఈ సందర్భం కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది. ఈ పరిమిత ఎడిషన్ నమూనాలు ప్రదర్శన సమయంలో మాత్రమే అందుబాటులో ఉంటాయి.ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ, జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ డా. జోయ్ ఆలుక్కాస్ ఇలా అన్నారు: "బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షోను చందా నగర్‌కు తీసుకురావడం మాకు చాలా సంతోషంగా ఉంది. హైదరాబాద్‌లోని ఈ ప్రాంతం ఆధునిక, ఆత్మవిశ్వాసంతో కూడిన శైలిని ప్రతిబింబిస్తుంది, మరియు మా సేకరణ ఆ స్ఫూర్తిని ప్రతిబింబించేలా, ధైర్యమైన, అందమైన మరియు అద్వితీయమైన డిజైన్‌లతో రూపొందించబడింది." ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రదర్శన సమయంలో ఒక లక్ష మరియు అంతకంటే ఎక్కువ విలువైన ప్రతి డైమండ్ ఆభరణాల కొనుగోలుపై కస్టమర్‌లకు ఉచితంగా 1 గ్రాము బంగారం నాణెం లభిస్తుంది. ఈ ప్రదర్శన జోయలుక్కాస్ చందా నగర్ షోరూంలో నిర్వహించబడుతుంది మరియు అక్టోబర్ 12 వరకు మాత్రమే పరిమిత కాలం పాటు కొనసాగుతుంది.

### హైదర్ నగర్ జయదుర్గ(మైసమ్మ) దేవాలయంలో జరిగిన పార్వతి పరమేశ్వరుల కళ్యాణంలో

పాల్గొన్న నార్నే శ్రీనివాసరావు



**తెలుగు జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 26,కూకట్పల్లి ప్రతినిధి ఎస్ఎం కుమార్**
హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ జయ దుర్గ మైసమ్మ దేవస్థానంలో శ్రీ దేవి శరన్న వరాత్రి (దసరా) మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజు నిర్వహించిన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ వేడుకల్లో వంద లాదిమంది భక్తులు ఉదయం నుండి శరన్నవరాత్రి ఉత్సవంలో భక్తిశ్రద్ధలతో పార్వతి పరమేశ్వర కళ్యాణంలో మునిగి తేలారు.భక్తి పాటలు పరమేశ్వరుని వివిధ రూపాలలో భూలోకం లోని మానవులు ముక్తిని పాటల రూపకంలో పురోహితులు నిష్టగా గానం చేస్తుండడం భక్తులు వారు కొల్చే విధానం తపిస్తే మరొకటి విస్మరించిపోయి పార్వతీ కళ్యాణం ఉండిపోవడం గమనార్హం. ఈ కార్యక్రమానికి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ కార్పొరేటర్ శ్రీనివాసరావు.ఈ సందర్భం గా మాట్లాడుతూ.... భక్తులకు,ప్రజలంద రికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండో మెంట్ ఈఓ సతీష్, బాబు,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఆయనే దానం చేశారు

### ఓజీ టైటిల్ విషయంలో నిర్మాత ఆసక్తికర వ్యాఖ్యలు

వర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' భారీ అంచనాల నడుమ గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలకు ముందే అద్భుతమైన హైప్ క్రియేట్ చేసుకున్న ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా, ప్రీమియర్స్‌తోనే ప్రభంజనం సృష్టించి, అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారానే రూ.100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రావడంతో చిత్ర బృందం ఆనందంలో మునిగిపోయింది. విడుదల రోజునే రెండు షోలు పూర్తయ్యాక టీమ్ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్మాత డీవీవీ దానయ్య మాట్లాడుతూ, 'ఓజీ' టైటిల్ వెనకున్న ఆసక్తికర విషయాన్ని బయట పెట్టారు."ఈ ప్రాజెక్ట్ మొదలు కావడానికి అసలు కారణం త్రివిక్రమ్ గారు. పవన్ కళ్యాణ్‌తో సినిమా చేయాలని అడిగినప్పుడు, డైరెక్టర్‌గా సుజిత్‌ని సూచించారు. త్రివిక్రమ్ లేకపోతే ఈ సినిమా ఉండేది కాదు. అభిమానులు, ప్రేక్షకుల అంచనాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. అందుకే ఎలాంటి కాంప్రమైజ్ లేకుండా, ఎంత ఎఫర్ట్ పెట్టాలో అంత పెట్టాలని ముందే నిర్ణయించుకున్నాం" అని చెప్పారు. దానయ్య మరో ముఖ్యమైన విషయాన్ని రివీల్ చేస్తూ..OG టైటిల్ అసలు నిర్మాత నాగ వంశీ దగ్గర ఉంది. ఆయనే రిజిస్టర్ చేసుకున్నారు. మేము అడిగిన వెంటనే ఆయన ఎలాంటి ఆలోచన లేకుండా మాకు ఇచ్చారు. ఈ టైటిల్ వల్లే సినిమాకు మరింత క్రేజ్ వచ్చింది. దానికి నాగ వంశీకి థ్యాంక్స్ చెప్పాలి అని తెలిపారు.సుజీత్ ఈ సినిమా కోసం రాత్రింబవళ్లు కష్టపడ్డాడు. ఆయన బేసిక్‌గా పవన్ కళ్యాణ్ ఫ్యాన్. థమన్ సంగీతం, నవీన్ నూలి ఎడిటింగ్, రవికే చంద్రన్ కెమెరా వర్క్ ఈ సినిమాకి బలమైన పిల్లర్స్. ప్రియాంక మోహన్, అర్జున్ దాస్, ఇమ్రాన్ హష్మీ, శ్రీయా రెడ్డి అద్భుతంగా చేశారు. ఏఎస్ ప్రకాష్ సెట్ వర్క్ కూడా సినిమాకి స్పెషల్ అయింది అని దానయ్య పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నటన చూసి నాకు పిచ్చెక్కిపోయింది. అభిమానుల ఆనందం తట్టుకోలేకపోతున్నాం. రిలీజ్ ముందు ఉన్న ఎగ్జైట్మెంట్, ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద రికార్డులుగా మారింది. ఇంత పెద్ద విజయాన్ని ఇచ్చినందుకు ప్రేక్షకులకి ధన్యవాదాలు అని ఆనందం వ్యక్తం చేశారు. మొత్తానికి, పవన్ కళ్యాణ్ 'ఓజీ' మొదటి రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ టాక్‌తో దూసుకెళ్తూ , అభిమానుల్లో పండగ వాతావరణం తీసుకొచ్చింది.

# నాకు తెలియకుండానే జీవో ఇచ్చేస్తారా?

తెలంగాణలో సినిమా టికెట్ రేట్లు ఇకపై పెరగవని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల OG సినిమా టికెట్ రేట్ల పెంపుపై హోం శాఖ ఇచ్చిన జీవోపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు తెలియకుండా ఎందుకు ఈ జీవో జారీ చేశారని ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను మంత్రి స్వాగతించారు. ఇక చిన్న సినిమాలు, పెద్ద సినిమాలు తేడా లేకుండా ఒక్కటే టికెట్ రేటు ఉంటుందని, సామాన్యులపై భారం పడకుండా రేట్లు పెంచబోమని స్పష్టం చేశారు.టాలీవుడ్‌లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' చిత్ర వివాదం తెలంగాణ ప్రభుత్వంలో కాక రేపుతోంది. ఈ చిత్రానికి సంబంధించి టిక్కెట్లు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణలో ప్రీమియర్ షోస్ కోసం జీఎస్టీతో కలిపి రూ.800, సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 4 వరకు సింగిల్ స్క్రీన్స్‌లో రూ.100, మల్టీప్లెక్స్‌ల్లో రూ.150 అదనంగా వసూలు చేసుకునే అవకాశం కల్పిస్తూ తెలంగాణ హోంశాఖ జీవో జారీ చేసింది. అయితే హోంశాఖ స్పెషల్ సీఎస్‌కు టికెట్ ధరలపై నిర్ణయం తీసుకునే అధికారం లేదంటూ మహేష్ యాదవ్ అనే వ్యక్తి హైకోర్టులో సవాల్ చేయగా సింగిల్ బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ఆ జీవోను సస్పెండ్ చేశారు. దీంతో షాకైన 'ఓజీ' మేకర్స్ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై డివిజనల్ బెంచ్‌కి అప్పీల్ చేసుకోగా శుక్రవారం వరకు స్టే విధించింది.'ఓజీ' టిక్కెట్ల రేట్ల పెంపుపై తాజాగా తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. 'ఓజీ' టిక్కెట్ల రేట్లు పెంచుకునేందుకు అనుమతిస్తూ జారీచేసిన జీవో తనకు తెలియకుండానే ఎందుకిచ్చారంటూ ఆయన హోం శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు వార్తలొస్తున్నాయి. సినిమా టిక్కెట్ల అంశం సినిమాటోగ్రఫీ మంత్రినైన తనకే తెలియకపోతే అర్థం ఏంటని ఆయన నిలదీశారట. 'ఓజీ' సినిమాకు ఆంధ్రప్రదేశ్ జీవో ఇచ్చారు కాబట్టే తెలంగాణలోనూ జీవో ఇచ్చారని తాను అనుకుంటున్నట్లు వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. అంతేకాదు టిక్కెట్ల రేట్ల పెంప జీవోను సస్పెండ్ చేస్తూ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును ఆయన స్వాగతించినట్లు సమాచారం.. భవిష్యత్తులో తెలంగాణలో ఏ సినిమాకి టిక్కెట్ల రేట్లు పెంపు ఉండబోదని, చిన్న సినిమా అయినా, పెద్ద సినిమా అయినా టిక్కెట్ రేట్లు సామాన్యులపై భారం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కోమటిరెడ్డి వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది.

# గోదారి ప్రేమసంగమం



సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్ జంటగా నటిస్తున్న చిత్రం 'గోదారి గట్టుపైన'. సుభాష్‌చంద్ర దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. జగపతిబాబు కీలక పాత్రధారి. గురువారం ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. లైట్‌హౌస్‌పైకి తన ప్రేయసిని తీసుకెళ్లిన హీరో అక్కడి నుంచి గోదావరి సముద్రంలో కలిసిపోయే దృశ్యాన్ని చూపిస్తాడు. ఈ సన్నివేశంతో మొదలైన గ్లింప్స్ ఆసక్తికరంగా సాగింది.'ఇదే సంగమం. ఇక్కడే గోదారి సముద్రంలో కలుస్తుంది. మంచినీరు ఉప్పునీరు వేరువేరు తత్వాలు అయినప్పటికీ రెండు ఒకటిగా కలిసిపోతున్నాయి. మనుషులు కూడా ఇలా భేదాభిప్రాయాలు లేకుండా కలిసిపోతే ఈ మతభేదాలు ఉండవు కదా' అంటూ హీరో చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. ఈ చిత్రానికి సంగీతం: నాగవంశీకృష్ణ, నిర్మాత: అభినవ్ రావు, రచన-దర్శకత్వం: సుభాష్‌చంద్ర.


Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049. Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223